
మనం
కడప | అన్నమయ్య

## ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం : తాసిల్దార్ మురళీకృష్ణ



పుల్లంపేట జూన్ 24 మనంన్యూస్: తిరుపతి జిల్లా పుల్లంపేట మండల నూతన తాసిల్దార్‌గా మురళీకృష్ణ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. అమరావతి సీఎంఓ కార్యాలయం నుంచి బదిలీపై పుల్లంపేటకు వచ్చిన ఆయనకు రెవెన్యూ శాఖ సిబ్బంది స్వాగతం పలికి, తమను తాము పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా మురళీకృష్ణ మాట్లాడుతూ ప్రజలకు, రైతులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తానని తెలిపారు. మండల ప్రజల సంక్షేమం కోసం అంకితభావంతో పనిచేస్తానని పేర్కొన్నారు. అనంతరం కార్యాలయ సిబ్బందితో సమావేశమైన ఆయన ప్రస్తుతం జరుగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) సర్వే పురోగతిపై ఆరా తీశారు. తదుపరి ఎన్ఫోర్స్మెంట్. డీటీ పుల్లంపేట మండల రేషన్ డీలర్లతో సమావేశమైన తాసిల్దార్ మురళీకృష్ణ, ప్రజా పంపిణీ వ్యవస్థలో భాగంగా చౌక దుకాణాల ద్వారా సరుకుల పంపిణీ పరిస్థితులపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పారదర్శకంగా సేవలు అందించాలని డీలర్లకు సూచించారు.

# గత వైకాపా ప్రభుత్వం అరాచకం తప్ప అభివృద్ధి శూన్యం



**తెదేపా నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు**

**ఐక్యతతో కలిసికట్టుగా గ్రామాల అభివృద్ధికి దోహదపడదాం**

**చమర్తి జగన్ మోహన్ రాజు**

**నూతన సీతారాముల ఆలయానికి భూమి పూజ – చమర్తి జగన్ మోహన్ రాజు**



వీరబల్లె మనం న్యూస్ జూన్ 24: గత వైకాపా ప్రభుత్వంలో అరాచకం తప్ప అభివృద్ధి శూన్యమని నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు విమర్శించారు. బుధవారం నాడు వీరబల్లె మండలం/గడికోట గ్రామపంచాయతీ /యర్ర పాపి రాజు గారి పల్లె గ్రామం నందు పర్యటిస్తూ మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తెలుగుదేశం పార్టీ – గ్రామ సమావేశాల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చమర్తి జగన్ మోహన్‌రాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ ఎన్నికల హామీలతో పాటు ప్రభుత్వ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను కూడా ప్రజలకు వివరించాలని పార్టీ శ్రేణులకు చమర్తి దిశానిర్దేశం చేశారు. అదేవిధంగా ఆయన మాట్లాడుతూ గ్రామస్థాయిలో నాయకులు/కార్యకర్తల ఐక్యమత్యంతో కలిసికట్టుగా గ్రామాల అభివృద్ధికి దోహదపడదామని జగన్ మోహన్ రాజు పిలుపునిచ్చారు. అనంతరం గ్రామస్తులతో కలిసి నూతన సీతారాముల ఆలయానికి సంబంధించిన భూమి పూజ కార్యక్రమంలో పాల్గొని టెంకాయ కొట్టి చమర్తి జగన్ మోహన్ రాజు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ శ్రీ సీతారాముల ఆలయానికి భూమి పూజ నిర్వహించడం గ్రామానికి ఎంతో శుభ పరిణామం / ఈ పవిత్ర కార్యక్రమాన్ని నిర్వహించిన గ్రామ పెద్దలు/ యువత/ గ్రామ ప్రజలందరికీ చమర్తి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు / నాయకులు/ కార్యకర్తలు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## అంతరించిపోతున్న యుద్ధకళల పరిరక్షణకు కృషి చేస్తున్న దాసరి జయచంద్రకు అభినందనలు

**రాజంపేట పార్లమెంటు జనసేన పార్టీ ఇంచార్జ్ యల్లటూరు శ్రీనివాసరాజును కలిసిన యుద్ధకళా శిక్షకుడు జయచంద్ర**





రాజంపేట జూన్ 24(మనం న్యూస్) : కర్రసాము, కత్తిసాము, కళరిపయట్టు వంటి ప్రాచీన భారతీయ యుద్ధకళలు నేటి తరానికి చేరవేస్తూ, చిన్నారులు మరియు మహిళల్లో ఆత్మరక్షణ నైపుణ్యాలను పెంపొందించేందుకు విశేషంగా కృషి చేస్తున్న రాజంపేట నియోజక వర్గం మాధవరంకు చెందిన జయచంద్రని రాజంపేట పార్లమెంటు జనసేన పార్టీ ఇంచార్జ్ యల్లటూరు శ్రీనివాసరాజు అభినందించారు. గత పది సంవత్సరాలుగా కడప పట్టణంతో పాటు పలు ప్రాంతాల్లో యుద్ధకళల ప్రదర్శనలు నిర్వహిస్తూ ప్రజల్లో అవగాహన కల్పిస్తున్న జయచంద్ర, ఈ కళలకు సంబంధించిన క్రీడల్లో పిల్లలకు శిక్షణ అందిస్తూ వారిని జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలకు తీసుకెళ్తున్నారు.దబుధవారం రాజంపేట జనసేన పార్టీ కార్యాలయం (యల్లటూరు భవన్) నందు యల్లటూరు శ్రీనివాస రాజు గారిని కలిసి, ఈ యుద్ధకళలను మరింత విస్తరించేందుకు ఒక ప్రత్యేక అకాడమీ స్థాపనకు సహకారం అందించాలని కోరుతూ వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా జయచంద్ర మాట్లాడుతూ కర్రసాము, కత్తిసాము, కళరిపయట్టు వంటి యుద్ధకళలను చిన్నారులు, యువత, మహిళలకు నేర్పిస్తూ ఆత్మరక్షణపై అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు.

కడప జిల్లాలో దిశా పోలీసు సిబ్బందికి కూడా ఆత్మరక్షణ శిక్షణ అందించామని పేర్కొన్నారు. గత పదేళ్లుగా పలు ఉన్నత పాఠశాలల్లో శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తూ విద్యార్థుల్లో క్రమశిక్షణ, ధైర్యం, ఆత్మవిశ్వాసం మరియు దేశభక్తి భావాలను పెంపొందిస్తున్నామని చెప్పారు. అంతరించిపోతున్న ఈ ప్రాచీన యుద్ధకళలను భవిష్యత్ తరాలకు అందించేందుకు ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు మరియు సామాజిక సంస్థలు చేయూతనివ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా యల్లటూరు శ్రీనివాస రాజు జయచంద్ర చేస్తున్న సేవలను అభినందిస్తూ, సంప్రదాయ యుద్ధకళల పరిరక్షణకు తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు.





## జులై 2వ తేదీ మంగంపేటకు రానున్న సీఎం సీఎం, డిప్యూటీ సీఎం, కేంద్ర మంత్రి

**మంగంపేటలో నిర్వహించనున్నవి బి జి రామ్ జి పథకం ప్రారంభోత్సవ సభ**

**సభాస్థలిని అధికారులతో కలిసి పరిశీలించిన ఎమ్మెల్యే అరవ శ్రీధర్,టిడిపి ఇన్చార్జ్ ముక్కా రూపానంద రెడ్డి**







రైల్వేకోడూరు, జూన్ 24, మనం న్యూస్ : తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గ పరిధిలోని ఓబులవారిపల్లి మండలం మంగంపేట వద్ద జాతీయ రహదారి పక్కనే ఉన్న లేఅవుట్‌లో జులై 2వ తేదీన జరగబోయే వి బి జి రాంజీ గ్రామీణ పథకం (వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్ ఘర్ మరియు అజీవిక మిషన్ (గ్రామీణ) ప్రారంభోత్సవ సభ జరగనున్న నేపథ్యంలో రైల్వే కోడూరు నియోజకవర్గ టిడిపి పార్టీ ఇన్చార్జ్, కూడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి, రైల్వే కోడూరు నియోజకవర్గ శాసనసభ్యులు అరవ శ్రీధర్,టిడిపి యువ నేత ముక్కా సాయి వికాస్‌రెడ్డిలు అధికారులతో కలిసి స్థల పరిశీలన చేపట్టడం జరిగింది. సభ స్థలాన్ని అధికారులు అనుమతించిన పిమ్మట నేటి నుండే సభాస్థలి పనులు ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ముక్కా రూపానంద రెడ్డి,అరవ శ్రీధర్‌లు మాట్లాడుతూ వీబీజి రాంజీ పథకం కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన గ్రామీణ ఉపాధి హామీ పథకం జూలై 2వ తేదీన ప్రతిష్టాత్మకంగా ప్రారంభించనున్న నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం రైల్వే కోడూరు నియోజకవర్గంలో ప్రారంభోత్సవ సభను ఏర్పాటు చేయాలని నిర్ణయించడంతో నేడు సంబంధిత అధికారులతో కలిసి సభాస్థలిని ఓబులవారిపల్లి మండలం మంగంపేట వద్ద ఉన్న సుమారు 50ఎకరాలలో అధికారులతో కలిసి పరిశీలించి పనులు ప్రారంభించడం జరిగాయని, ఈ సభకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, కేంద్ర గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ మరియు ఆంధ్రప్రదేశ్ ఇతర మంత్రి, ఎమ్మెల్యేలు, ఇంచార్జ్ లు విచ్చేయుచున్న నేపథ్యంలో సభను విజయవంతం చేయడానికి కృషి చేస్తున్నామని సందర్భంగా ఆయన తెలియజేశారు. ఈ సభాస్థలి పరిశీలనలో రైల్వేకోడూరు నియోజకవర్గ ఎన్ డి ఏ కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# చిన్నకొత్తపల్లి పాఠశాలకు మళ్లీ వెలుగులు

## 6, 7 , 8 తరగతుల నిర్వహణకు అనుమతి

## అధికారులు – ప్రజాప్రతినిధుల సమిష్టి కృషితో ఫలించిన గ్రామ ప్రజల పోరాటం



ఒంటిమిట్ట జూన్ 24(మనం న్యూస్) : ఎన్నో రోజులుగా గ్రామ ప్రజలు, విద్యార్థుల తల్లిదండ్రులు ఎదురుచూస్తున్న శుభవార్త చిన్నకొత్తపల్లికి చేరింది. పాఠశాలల హేతుబద్ధీకరణలో భాగంగా ప్రాథమిక పాఠశాలగా మారిన చిన్నకొత్తపల్లి పాఠశాలకు తిరిగి 6, 7, 8 తరగతుల నిర్వహణకు విద్యాశాఖ అనుమతి మంజూరు చేసినట్లు సమాచారంతో గ్రామంలో ఆనందోత్సాహాలు వెల్లివిరిశాయి. అదనపు తరగతుల రాకతో ఇద్దరు అదనపు టీచర్లు పాఠశాలకు రానున్నారు. విద్యార్థుల సంఖ్య అనుకున్న స్థాయి కన్నా ఎక్కువగా పెరిగితే అదనంగా మరో ఇద్దరు వచ్చే అవకాశం ఉంది. గత ఏడాది పాఠశాల హోదా మార్పుతో విద్యార్థులు, తల్లిదండ్రులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. గ్రామంలోనే ఉన్నత తరగతుల విద్య అందుబాటులో లేకపోవడం వల్ల చిన్నారులు ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ నేపథ్యంలో గ్రామస్తులు అనేకసార్లు అధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లడంతో పాటు నిరసన కార్యక్రమాలు కూడా చేపట్టారు.

**దగ్గరుండి పర్యవేక్షించిన ఎమ్మెల్సీ, ఇన్‌చార్జి**

ఈ అంశాన్ని ప్రజాప్రతినిధుల స్థాయిలో ముందుకు తీసుకెళ్లడంలో ఎమ్మెల్సీ రామగోపాల్‌రెడ్డి విశేషంగా కృషి చేసినట్లు తెలుస్తోంది. జిల్లా విద్యాశాఖ అధికారి మరియు జిల్లా కలెక్టర్లతో నిరంతర సంప్రదింపులు జరిపారు. విజయవాడ స్థాయిలో సంబంధిత ఉన్నత అధికారులతో నిరంతరం సమీక్ష నిర్వహిస్తూ సమస్య పరిష్కారానికి కృషి చేశారని గ్రామస్తులు పేర్కొన్నారు. అలాగే రాజంపేట నియోజకవర్గ ఇన్‌చార్జి చమర్తి జగన్మోహన్‌రాజు కూడా పాఠశాల అప్‌గ్రేడ్ అంశాన్ని ప్రత్యేకంగా పర్యవేక్షిస్తూ అధికారులతో సంప్రదింపులు జరిపారని గ్రామస్తులు తెలిపారు. గ్రామీణ విద్యాభివృద్ధికి ఆయన చూపిన చొరవ అభినందనీయమని పేర్కొన్నారు.

**డీఈఓ చొరవతో పరిష్కారం**

ఈ సమస్య పరిష్కారంలో జిల్లా విద్యాశాఖ అధికారి షంషుద్దీన్ కీలక పాత్ర పోషించినట్లు గ్రామస్తులు పేర్కొంటున్నారు. గతంలో గ్రామానికి వచ్చి ఇచ్చిన హామీని నిలబెట్టుకునేందుకు ఆయన ప్రత్యేక చొరవ చూపారని, అవసరమైన ప్రతిపాదనలను ఉన్నతాధికారులకు పంపించి ప్రక్రియ వేగవంతం చేశారని తెలిపారు. పరిపాలనా పరమైన అడ్డంకులను అధిగమిస్తూ పాఠశాలకు మళ్లీ 6, 7 , 8తరగతుల అనుమతి వచ్చేలా కృషి చేశారని గ్రామస్తులు కొనియాడుతున్నారు.

**బొబ్బిలి రాయుడు నిరంతర ప్రయత్నాలు**

చిన్నకొత్తపల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు బొబ్బిలి రాయుడు ఈ అంశంలో మొదటి నుంచీ పట్టుదలతో వ్యవహరించినట్లు గ్రామస్తులు చెబుతున్నారు. గ్రామ ప్రజల ఆకాంక్షలను అధికారుల దృష్టికి తీసుకెళ్లడం, ప్రజాప్రతినిధులతో సమన్వయం చేయడం, పాఠశాల సమస్యపై నిరంతరం ఫాలోఅప్ చేయడం ద్వారా అనుమతి సాధించడంలో ప్రధాన పాత్ర పోషించారని పేర్కొన్నారు.

గ్రామ ప్రజల తరఫున పలుమార్లు అధికారులను కలుసుకుని సమస్య తీవ్రతను వివరించడం, పాఠశాల అవసరాన్ని నొక్కిచెప్పడం వల్లే సానుకూల నిర్ణయం వెలువడిందని గ్రామస్తులు అభిప్రాయపడుతున్నారు.

**గ్రామంలో హర్షాతిరేకాలు**

6, 7, 8 తరగతుల అనుమతి వార్త వెలువడడంతో గ్రామంలో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు ఆనందం వ్యక్తం చేస్తూ ఈ నిర్ణయానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.

గ్రామీణ ప్రాంతాల్లో విద్యా సౌకర్యాల పరిరక్షణకు ఇది మంచి ఉదాహరణగా నిలుస్తుందని, భవిష్యత్తులో పాఠశాల మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.

**కృతజ్ఞతల వెల్లువ – పాలాభిషేకం**

పాఠశాలకు 6, 7,8 తరగతుల అనుమతి రావడంపై గ్రామస్తులు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, ఎమ్మెల్సీ రామగోపాల్‌రెడ్డి, రాజంపేట నియోజకవర్గ ఇన్‌చార్జి చమర్తి జగన్మోహన్‌రాజు,జిల్లా విద్యాశాఖ అధికారి షంషుద్దీన్ తదితరులకు కృతజ్ఞతా పూర్వకముగా పాలాభిషేకం నిర్వహించారు. గ్రామ విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని స్పందించిన అందరికీ ధన్యవాదాలు తెలిపారు.మధు,రాణి, వెంకటేష్, శ్రీను, తాళ్లపాక సుబ్బయ్య, నడిపెయ్య ,నాగజ్యోతి ,రెడ్డమ్మ అంగన్వాడి టీచర్ నిర్మల, సుభాషిని, మహాలక్ష్మి ,సుప్రజ, రాధమ్మ, రామసుబ్బమ్మ , లత ,సుధామణి, చైతన్య పాల్గొన్నారు

# శ్రీ భూనిలా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభం

## 11 రోజులపాటు అత్యంత వైభవంగా నిర్వహించనున్న వెంకటేశ్వర స్వామి ఉత్సవాలు

## మొదటిరోజు బుధవారం రాత్రి వైభవంగా స్వామివారికి మృత్సంగ్రహణం, అంకురార్పణ











చిట్వేలి జూన్ 24 మనం న్యూస్ ప్రతినిధి: చిట్వేలి మండల కేంద్రంలోని కంప సముద్రం పంచాయతీ కే.ఎస్ అగ్రహారం గ్రామంలో శ్రీ భూనిలా సమేత వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలు 24వ తేదీ బుధవారం నుండి 11రోజుల పాటు స్వామి వారి ఉత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించడం జరుగుతుందని ఆలయ ధర్మకర్త చెట్లూరు శేఖర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొదటి రోజు జూన్ 24.బుధవారం రాత్రి మృత్యం గ్రహణం, అంకురార్పణ. 25.గురువారం ఉదయం – తిరుచ్చి ఉత్సవం, ధ్వజారోహణం, రాత్రీకీ శేషవాహనం. 26.శుక్రవారం ఉదయం – ఆస్థాన ఉత్సవం, శేషవాహనం. 27.శనివారం ఉదయం – ఆస్థాన ఉత్సవం, రాత్రికి యాలివాహనం. 28.ఆదివారం ఉదయం – ఆస్థాన ఉత్సవం, రాత్రికీ హనుమద్వాహనం. 29.సోమవారం ఉదయం – మోహిని తిరుక్కోలం, రాత్రికి గరుడ వాహనం. 30.మంగళవారం సాయంత్రం – కళ్యాణోత్సవం, పల్లకి ఉత్సవం, రాత్రికి గజవాహనం. 1.బుధవారం రథోత్సవం, రాత్రికి ప్రాకారోత్సవం. 2.గురువారం సాయంత్రం – జల ద్రోణోత్సవం, రాత్రికి అశ్వ వాహనం, దోపు ఉత్సవం, ప్రణయ కలహం. 3.శుక్రవారం ఉదయం – తీర్థ వారి, అవృతం, చక్రస్నానం, రాత్రికి హంస వాహనం, ధ్వజా రోహణం. 4.శనివారం ఉదయం – కలశ స్థాపన మూలవర్లకు తిరుమంజనం. రాత్రికి ద్వాదశ రాధనం, పుష్పయాగం, ప్రాకారోత్సవం, ఏకాంత సేవ కార్యక్రమాలు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించడం జరుగుతుందని ధర్మకర్త చెట్లూరు శేఖర్ తెలియజేశారు. ఈ 11 రోజులపాటు నిర్వహించనున్న స్వామివారి ఉత్సవాలలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామి అమ్మవార్లను దర్శించుకుని మీ కోర్కెలను తీర్చుకోవాల్సిందిగా ఆలయ ధర్మకర్త, కమిటీ వారు తెలియజేశారు.

# జనసేన పార్టీ ఉమ్మడి కడప జిల్లా కార్యక్రమాల కార్యవర్గ సభ్యులుగా గురివిగారి వాసు

## జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు



రాజంపేట జూన్ 24(మనం న్యూస్) : జనసేన పార్టీ ఉమ్మడి కడప జిల్లా కార్యక్రమాల కార్యవర్గ సభ్యులుగా నియమితులైన గురివిగారి వాసు పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నా పైన నమ్మకం ఉంచి ఈ బాధ్యతను ఇచ్చినందుకు నీతి నిజాయితీతో ఈ బాధ్యతను ముందుకు తీసుకెళ్తామని చెప్పారు. అలాగే రాజంపేట పార్లమెంట్ సమన్వయకర్త అతి కారి క్రిష్ణ కు ప్రత్యక ధన్యవాదాలు తెలియజేశారు. జనసేన పార్టీ రాజంపేట పార్లమెంటు పర్యవేక్షణ కమిటిలో నాకు స్థానం కల్పినందుకు పవన్ కళ్యాణ్ గారి నాయకత్వం లో జనసేన పార్టీ బలోపేతం కోసం చేస్తున్న అహర్నిశ కృషికి నా హృదయపూర్వక అభినందనలు తెలియ జేస్తున్నాను. మీ ఆలోచనలు, మీ లక్ష్యాలను సాధించడంలో మేము కూడా మీతో పాటు నిబద్ధతతో పనిచేస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు మీరు ఇచ్చిన ఈ బాధ్యతను నీతి, నిజాయితీతో నిర్వర్తిస్తూ, పార్టీ అభివృద్ధికి నా శక్తి మేరకు కృషి చేస్తానని తెలియజేశారు .



# ప్రజల సమస్యలు పరిష్కారానికి అధికారులు కృషి చేయాలి

## ఎంపీపీ సౌందర్య, వైస్ ఎంపీపీ విజయ్ రెడ్డి

పెనగలూరు(జూన్ 24),మనంన్యూస్: ప్రజల సమస్యలు వేగంగా పరిష్కారం చేసే విధంగా అధికారులు కృషి చేయాలని ఎంపీపీ కొండూరు సౌందర్య, వైస్ ఎంపీపీ లు కొండూరు విజయ్ రెడ్డి, బొడ్డు రోశయ్య తెలిపారు. బుధవారం ఎంపీపీ అధ్యక్షతన పెనగలూరు మండల సర్వ సభ్య సమావేశాన్ని నిర్వహించారు. మండల స్థాయి అధికారులు వారి శాఖలలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి ప్రజా ప్రతినిధులకు తెలియజేసారు. శాఖల వారీగా సమీక్ష చేసారు. వెలుగు కార్యాలయం లో ఉన్న కుట్టు మిషన్లు వెంటనే లబ్ధిదారులకు పంచె విధంగా చర్యలు తీసుకోవాలని వైస్ ఎంపీపీ కొండూరు విజయ్ రెడ్డి ఏపీఎం నిరంజన్ కుమార్ కు చెప్పారు. ఎస్సై అరుణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ మహిళలపై వేధింపులు పై , మైనర్ లు వాహనాలు నడపటంపై, మొబైల్ పోయినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఎటువంటి సమస్యలు ఉన్నా పోలీసు వారిని సంప్రదించాలని సూచించారు. ఆన్లైన్ మోసాలు, బెట్టింగ్, సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ఉదయగిరి సుబ్బరాయుడు, ఎంపిటిసిలు శ్రీనివాసుల నాయుడు, సహబుద్దీన్, లక్ష్మి దేవి, కో అప్షన్ సభ్యుడు లాడెన్, ఎంపీడివో విజయా రావు,డిటి సుమని, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# ఓటర్ల వెరిఫికేషన్‌లో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలి

## పద్మశాలి యువజన విభాగం కార్యదర్శి అవ్వారు రవిశంకర్ పిలుపు



సిద్ధవటం, జూన్ 24(మనంన్యూస్): ఓటర్ల వెరిఫికేషన్ (పరిశీలన, సర్) కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని తమ ఓటు వివరాలను పరిశీలించుకోవాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పద్మశాలి సంక్షేమ సంఘం యువజన విభాగం కార్యదర్శి అవ్వారు రవిశంకర్ కోరారు. బుధవారం మాధవరం-1 గ్రామంలో ఆయన మాట్లాడుతూ ప్రతి కుటుంబ సభ్యుల ఓటు వివరాలను పరిశీలించి, తప్పులు ఉంటే సరిచేసుకోవాలని సూచించారు. ఓటర్ల జాబితాలో పేర్లు లేకపోయినా, వివరాల్లో మార్పులు అవసరమైనా వెంటనే అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని తెలిపారు. జూలై 14 వరకు కొనసాగనున్న ఈ ప్రక్రియలో ప్రజలు సహకరించాలని కోరారు. దొంగ ఓట్లు, ఒకే వ్యక్తికి పలు ప్రాంతాల్లో ఓట్లు నమోదు కాకుండా అధికారులు క్షుణ్ణంగా పరిశీలించాలని అన్నారు. మరణించిన వారి పేర్లు, ఇతర ప్రాంతాలకు శాశ్వతంగా తరలివెళ్లిన వారి వివరాలను ఆధారాలతో పరిశీలించి ఓటర్ల జాబితాను పకడ్బందీగా రూపొందించాలని సూచించారు. యువత కొత్త ఓటర్లుగా నమోదు చేసుకుని ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వాములు కావాలని అవ్వారు రవిశంకర్ పిలుపునిచ్చారు.

# నిరుపయోగంగా రెవెన్యూ ఇనస్పెక్టర్ కార్యాలయం


## భవనం చుట్టుపక్కల చెత్తాచదరలతో నిండి ఉన్న భవనం




చిట్వేలి జూన్ 24 మనం న్యూస్ ప్రతినిధి: తిరుపతి జిల్లా చిట్వేలి మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ కార్యాలయం అపరిశుభ్రతకు నిలయంగా, అలాగే మందుబాబులకి అడ్డగా మారింది. ముఖ్యంగా గ్రంథాలయం పక్కన ఉండడం దగ్గరిలో అంగన్వాడి సెంటర్ ఉండడం వలన అక్కడికి నిత్యం ప్రజలు వస్తూ ఉంటారు. అలాగే చిన్న పిల్లలు ఆ సెంటర్లో ఉండడం జరుగుతుంది. సమస్యల పట్ల తక్షణమే స్పందించే మండల తాసిల్దార్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ కార్యాలయం పై తక్షణమే స్పందించి అక్కడ పూర్తి అపరిశుభ్రంగా ఉన్న ఆ భవనాన్ని తిరిగి వినియోగంలోకి తెచ్చుకునేందుకు ప్రయత్నం చేయాలని భవనం ఉపయోగంలో ఉంటే మందుబాబులు అక్కడికి వెళ్లడానికి వీలుండదని పలువురు ప్రజలు అంటున్నారు. నేడు తాసిల్దార్ కార్యాలయం సమస్యలను పరిష్కరించడంలో కానీ ప్రజా సమస్యల పరిష్కార నివేదిక సక్రమంగా జరిగేటట్లు చూడడంలో గాని కార్యాలయ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంలో ముందంజలో ఉన్నారు. మండల వ్యాప్తంగా వారిపై ప్రశంసలు వస్తున్నాయి. తాసిల్దార్ తక్షణమే స్పందించి రెవెన్యూ ఇన్స్పెక్టర్ కార్యాలయంపై తక్షణమే చర్యలు తీసుకుంటారని ప్రజలు చర్చించుకుంటున్నారు.

# శ్రీ పార్వతి వర్ధిని దేవి సమేత శాంతి లింగేశ్వర స్వామి 137వ వార్షిక బ్రహ్మోత్సవాలకు సర్వం సిద్ధం

పుల్లంపేట జూలై 24 మనం న్యూస్:తిరుపతి జిల్లా పుల్లంపేట మండలంలో వెలసిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ పార్వతి వర్ధిని దేవి సమేత శ్రీ శాంతి లింగేశ్వర స్వామి వారి 137వ వార్షిక బ్రహ్మోత్సవాలు ఈ నెల 25వ తేదీ గురువారం ధ్వజారోహణ కార్యక్రమంతో ఘనంగా ప్రారంభం కానున్నాయి. జూలై 4వ తేదీన ఏకాంత సేవతో ఉత్సవాలు ముగియనున్నట్లు ఆలయ భక్త కమిటీ సభ్యులు తెలిపారు.సుమారు 510 సంవత్సరాల క్రితం నిర్మితమైన ఈ ప్రాచీన శివాలయం, అనంతరం లింగాయుత వంశోద్ధారకుడు కీర్తి శేషులు ఊటుకూరు గుండప్ప ప్రాకారాలతో పాటు ఆలయ అభి వృద్ధికి విశేష కృషి చేసి పునర్నిర్మాణం చేపట్టినట్లు ఆలయ చరిత్ర తెలియజేస్తోంది.కలియుగ కైలాసంగా పేరుగాంచిన ఈ పుణ్యక్షేత్రం భక్తకోటికి దివ్యధామంగా విరాజిల్లుతూ, చుట్టుపక్కల ప్రాంతాల్లో విశేష ఖ్యాతిని సంపాదించుకుంది. ప్రతి సంవత్సరం నిర్వహించే బ్రహ్మోత్సవాలకు వేలాదిమంది భక్తులు హాజరై స్వామివారి ఆశీస్సులు పొందడం ఆనవాయితీగా వస్తోంది. ఈ ఏడాది కూడా బ్రహ్మోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తిచేసినట్లు భక్త కమిటీ సభ్యులు తెలిపారు. ఉత్సవాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.






# రాజంపేటలో మరింత బలోపేతం అవుతున్న జనసేన పార్టీ

**రాజంపేట పార్లమెంటు జనసేన పార్టీ ఇంచార్జ్ యల్లటూరు శ్రీనివాస రాజు ఆధ్వర్యంలో జనసేన పార్టీలో చేరికలు**

రాజంపేట మనం న్యూస్ జూన్ 24

కడప జిల్లా, రాజంపేట నియోజకవర్గం, రాజంపేట పట్టణంలోని జనసేన పార్టీ కార్యాలయం (యల్లటూరు భవన్) నందు నిర్వహించిన ఈ కార్యక్రమంలో నందలూరు మండలం మదనమోహనపురం పంచాయతీ పరిధిలోని చింతకాయలపల్లి గ్రామానికి చెందిన పలువురు సీనియర్ రాజకీయ నాయకులు, తిక్కా మల్లికార్జున ఆధ్వర్యంలో జనసేన పార్టీలో చేరారు. ఈ సందర్భంగా యల్లటూరు శ్రీనివాసరాజు చేరిన నాయకులకు పార్టీ కండువాలు కప్పి సాదరంగా జనసేన పార్టీలోకి ఆహ్వానించా ఈ సందర్భంగా తిక్క మల్లికార్జున మాట్లాడుతూ జనసేన పార్టీ సిద్ధాంతాలు, జనసేన అధ్యక్షులు మరియు ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆశయాలు, రాష్ట్ర అభివృద్ధి కోసం ఆయన తీసుకుంటున్న దూరదృష్టి నిర్ణయాలు, భావితరాల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని చేపడుతున్న కార్యక్రమాలు,తమను ఎంతో ఆకర్షించాయని తెలిపారు. అలాగే రాజం పేటలో యల్లటూరు శ్రీనివాసరాజు పార్టీ కార్యాలయాన్ని ఏర్పాటు చేసి ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. గ్రామాల్లో రోడ్లు, కాలువలు, తాగునీరు వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధికి అధికారులతో సమన్వయం చేస్తూ ప్రజల మన్ననలు పొందుతున్న నాయకుడిగా ఆయన ఎదుగుతున్నారని కొనియాడారు. ఆయన నాయకత్వాన్ని మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా తాము జనసేన పార్టీలో చేరామని, పార్టీ అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు సుదర్శన్ మదన్మోహన్ కన్నయ్య గంగయ్య నారాయణ నాగరాజు పెంచలయ్య వెంకటరమణ కోటి కృష్ణయ్యబండకాల నరేష్ రఫీ వంశీకృష్ణ ప్రసన్న కుమార్ నారాయణ ఆదినారాయణ అలాగే స్థానిక జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, సాదక్ లు, ఉద్యమి లు మరియు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో ప్రత్యేక ప్రార్థనలు





పొద్దుటూరు జూన్ 24 మనం న్యూస్

ప్రతి సంవత్సరం మొహరం మాసం 8వ రోజున (ఆట్ ఖన్) నిర్వహించే శ్రీశ్రీశ్రీ హజరత్ షా హుస్సేన్ వలి స్వామి వారి సంవత్సరీకం (బర్సీ) సందర్భంగా నేడు స్థానిక బంగారు బజార్ లోని షాహుసైన్ వలి స్వామివారి దర్గా నందు ఉదయం నమాజ్ అనంతరం ఖురాన్ పఠనం చేసి తరువాత అంజుమన్ కమిటీ వారు మరియు భక్తులు స్వామివారికి ఘనమైన పూల దుప్పటి , గంధం సమర్పించి, భక్తిశ్రద్ధలతో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం దువా చేసారు. ఈ కార్యక్రమం ఏపీ స్టేట్ షేక్ వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ఓ ప్రొద్దుటూరు అంజుమన్ అహ్లే ఇస్లాం కమిటీ అధ్యక్షులు డా. వి.ఎస్. ముక్తియార్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమం ఉపఅధ్యక్షులు బొల్లారం భాషా కమిటీ కార్యదర్శి ఖురేషి ఇలియాస్ అంజుమన్ సభ్యులు కె. ఖలీల్ భాషా ఇతర అంజుమన్ సభ్యులు తదితరులు నిర్వహించారు. అలాగే వందలాది మంది భక్తులు హాజరై స్వామివారి ఆశీస్సులు పొందారు. ఈ వేడుకలు ఆధ్యాత్మిక వాతావరణంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించబడగా, సమాజ శాంతి, సౌభ్రాతృత్వం మరియు ప్రజల సంక్షేమం కోసం ప్రత్యేక ప్రార్థనలు చేశారు.



## మొహరం వేడుకలకు హాజరైన నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్‌రాజు



వీరబల్లె మనంన్యూస్ జూన్ 24: హిందూ/కలిసి మెలిసి ప్రశాంతంగా పండుగలు నిర్వహించుకోవాలని నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు పేర్కొన్నారు. బుధవారం నాడు వీరబల్లె మండలం/ఈడిగ పల్లె నందు పర్యటిస్తూ గ్రామస్తుల ఆహ్వానం మేరకు మొహరం వేడుకలకు శ్రీ చమర్తి జగన్ మోహన్ రాజు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొహరం పండుగ త్యాగాలకు ప్రతీకకా నిలుస్తుందని చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేశారు. అంతకుముందు గ్రామంలో పర్యటించిన చమర్తి జగన్ మోహన్ రాజు గారికి గ్రామస్తులు పెద్ద ఎత్తున బాణాసంచా కాలుస్తూ బ్యాండ్ వాయిద్యాల మధ్య ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పలువురు వీరబల్లె పార్టీ ముఖ్య నాయకులు/నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# రొట్టెల పండుగ నిర్వహణను ప్రణాళికాబద్ధంగా చేపట్టండి:కమిషనర్



నెల్లూరు మనంన్యూస్ 24 జూన్ నెల్లూరు జిల్లా ; రాష్ట్ర పండుగగా గుర్తింపు పొందిన నెల్లూరు బారాషహీద్ దర్గా రొట్టెల పండుగ నిర్వహణను ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని నగర పాలక సంస్థ వివిధ విభాగాల అధికారులను కమిషనర్ వై.ఓ నందన్ సూచించారు. రొట్టెల పండుగ నిర్వహణపై సమీక్షా సమావేశాన్ని కార్యాలయంలోని కమీషనర్ ఛాంబర్ లో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఈనెల 26వ తేదీ నుంచి ఐదు రోజుల పాటు పండుగ జరిగే దర్గా ప్రాంగణంలో మంచినీటి సదుపాయం, హై మాక్స్ విద్యుత్ లైట్లు, తాత్కాలిక అంతర్గత దారుల నిర్మాణం, పారిశుద్ధ్య నిర్వహణ, బ్లీచింగ్, సున్నం, మొబైల్ టాయిలెట్లు, బయో టాయిలెట్లు, రిసెప్షన్ సెంటర్ ఏర్పాటు, సి.సి కెమెరాలు, పార్కింగ్ ఏర్పాట్లు, పార్కింగ్ ప్రాంతాల్లో వసతులు, మైక్ అనౌన్స్మెంట్, ఘాట్ ప్రాంతంలో షవర్ల ఏర్పాటు, దుకాణాల మార్కింగ్, రూట్ మ్యాప్ ల ప్రదర్శన, క్యూ ఆర్ కోడ్ స్కానర్ల ద్వారా మార్గం వివరాలు, బారికేడ్ల నిర్మాణం తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఈ సమావేశంలో డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ దినేష్, ఇంజనీరింగ్ విభాగం ఎస్.ఈ రహంతు జానీ, ఈ.ఈ లు శేషగిరిరావు, అనిల్ కుమార్, సిటీ ప్లానర్ రఘురాధరావు, టి.పి.ఆర్.ఓ వాసు బాబు, మేనేజర్ రాజేశ్వరి, వెటర్నరీ డాక్టర్ మదన్ మోహన్, రెవెన్యూ అధికారులు సమద్, శ్రీనివాసులు, సూపరింటెండెంట్ లు, శానిటేషన్ సూపర్ వైజర్లు, సిబ్బంది పాల్గొన్నారు.